www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 8 జనవరి 2023

5



అన్నమయ్య

ఉద్యోగాల భర్తీలో రాజకీయ ప్రమేయం తగదు : సిఐటియు

రాజంపేట అర్బన్ : అంగన్వాడీ పోస్టుల నియామకంలో రాజకీయ నాయకుల జోక్యం తగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇతర శాఖల నుంచి ఐసిడిఎస్ శాఖకు ఉద్యోగులను బదిలీ చేస్తుండటాన్ని ఖండించారు. ఐసిడిఎస్‌లో ఖాళీ ఏర్పడిన టీచర్ పోస్టులను విద్యార్హతను బట్టి ఆయాలకు పదోన్నతి కల్పించాలన్నారు. ఐసిడిఎస్‌లో పనిచేసే వారికి పదోన్నతులు కల్పించాలని జిఒ ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా రాజకీయ నాయకుల ప్రమేయంతో అధికారులు జిఒను తుంగలో తొక్కడంతో ఆయాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పదోన్నతులు ఐసిడిఎస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలోనే జరగాలన్నారు. అప్పుడే అనేక సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేసే చిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఉన్న ఫళంగా ఇతర శాఖల అధికారులు ఐసిడిఎస్ శాఖపై చేపట్టే పెత్తనాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర శాఖల పెత్తనం వల్ల ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను వెంటనే ఉపసంహరించుకోకుంటే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

పెండింగ్ డిఎలను చెల్లించాలి : ఫ్యాప్టో



మాట్లాడుతున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి- రాయచోటి

పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించి ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలని అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ సొమ్ము నుంచి కుటుంబ అవసరాల కోసం రుణం రూపంలో తీసుకోలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తానని ఒట్టు వేయించుకొని, నేడు జిపిఎస్ పేరుతో ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడానికి చర్యలకు ఉపక్రమించడం అన్యాయమని తెలిపారు. నెలపొడవునా పనిచేసిన కాలానికి ఒకటవ తేదీనే జీతాలు చెల్లించకపోవడం ఒక ఎత్తు అయితే జీతాల కన్నా సంక్షేమ పథకాలే ముఖ్యమని పాలకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒకవైపు దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని చెబుతూనే ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఎలు, డిఎల బకాయిలు సరైన సమయంలో వేతనాలు చెల్లించకపోవడం దారుణమని చెప్పారు. ఏవైనా సమస్యల పట్ల గళం విప్పితే అక్రమ కేసులు, అరెస్టులు, బైండోవర్లు ఉపాధ్యాయులపై ప్రయోగించడం ఏ విధంగా ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వమో వారే చెప్పాలని కోరారు. తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ సంఘం నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి చిత్తశుద్ధితో వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలు చేయాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో నాయకులు జాబీర్, సుబ్రమణ్యం రాజు, జగన్ మోహన్ రెడ్డి, గోపాల్ నాయక్, రాజా రమేష్, శివా రెడ్డి, సురేంద్రారెడ్డి, రామచంద్ర, గఫార్ ఖాన్, ముజాహిద్, సబాతుర్, హరి బాబు, నాదిర్‌షా, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డిపిఒ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గ్రామ పంచాయతీలో కార్యదర్శులు, డిజిటల్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు సక్రమంగా విధులకు హాజరవుతూ లక్ష్యాలను అధిగమించేందుకు తమ వంతు కృషి చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని న్యూ ఆంధ్ర కళ్యాణ మండపంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ రకాల అంశాలపై సమీక్షించారు. మండలాల వారిగా పంచాయతీ కార్యదర్శులను డిజిటల్, కంప్యూటర్ ఆపరేటర్లతో పంచాయతీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొన్ని మండలాల్లో లక్ష్యాన్ని చేరుకోకపోవడంతో వారికి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిపిఒ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో కుక్కలు, కోతులు లేకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా 100 శాతం పన్నులను రాబట్టాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని, పంచాయతీల్లో ప్రత్యేక బోర్డులు పెట్టాలని చెప్పారు. ఎవరైనా పంచాయతీ అధికారులు మాట వినకుండా వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కేసులు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఇళ్లలోంచి, హోటల్లలోనూ రోడ్లపైకి మురుగు నీరు వదులుతుంటే అటువంటి వారిపై సత్వర చర్యలు తీసుకొని పారిశుద్ధ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొని అంటువ్యాధులు ప్రబలకుండా సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉన్నతాధికారులు ఫోన్ చేసినప్పుడు తప్పకుండా స్పందించాలని తెలిపారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ధనలక్ష్మి

సిఐటియులో ల్యాబ్ టెక్నీషియన్లు చేరిక

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

పట్టణంలోని పలురకాల ల్యాబ్ టెక్నీషియన్లు సిఐటియు అనుబంధ ఎపి పారామెడికల్ అసోసియేషన్‌లో చేరారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో పారామెడికల్ అసోసియేషన్ సమావేశం జిల్లా అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లతో శారీరక, మానసిక శ్రమ తీవ్రమైందన్నారు. పనిముగించుకుని వెళ్లే రాత్రిపూట పోలీస్ ఇతర సమస్యలు ఎదురయ్యే క్రమంలో వారికి గుర్తింపుకార్డులు, సామాజిక భద్రత కల్పించే బాధ్యత యాజమాన్యాలదేనని తెలిపారు. డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఇచ్చే జీతం ప్రతి నెల ఐదవ తేదీలోగా ఇవ్వాలన్నారు. వారాంతపు సెలవులివ్వని అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్‌తోపాటు ఎనిమిది గంటల పని అమలు చేసి పండగల బోనస్ ఇవ్వాలన్నారు. ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. స్టాఫ్ నర్స్, లేడీ స్టాఫ్ రెస్ట్ రూమ్ ఇవ్వాలని సూచన చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఓబులమ్మ, కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఫయాజ్, ల్యాబ్, ఇసిజి, ఎక్స్‌రే, స్కానింగ్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లతో కూడిన కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్‌గా జె.అనిల్ కుమార్, కో-కన్వీనర్‌గా కె.రవీంద్ర, కమిటీ సభ్యులుగా జె.నాగరాజ, బాలాజీ, సాయికుమార్‌రెడ్డి, కెవి.రమణ, వీరయ్య, మహమ్మద్ రఫీ, గణేష్, మధు, సాహేబ్, అక్రమ్, ఫ్రెడ్డీ, మస్తాన్, జాఫర్, శ్రీనివాసులు, రెడ్డికుమార్‌లతో పాటు పలువురు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



టెక్నీషియన్ల నూతన కమిటీతో సిఐటియు నాయకులు

ఉన్నత చదువులు ప్రశ్నార్థకమే : ఎస్ఎఫ్ఐ



ప్రతులను దగ్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విదేశీ యూనివర్సిటీలతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు ప్రశ్నార్థకమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, నరసింహులు అన్నారు. విదేశీ యూనివర్సిటీలను స్వాగతిస్తూ మన దేశంలో క్యాంపస్‌లు పెట్టుకోవడానికి ఫీజులు నిర్ధారణ ప్రవేశాలలో స్వేచ్ఛను కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ ముసాయిదా మార్గదర్శకాలను ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ యూనివర్సిటీలు మన దేశానికి రావడం వల్ల పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మన రాష్ట్రంలో డీఎండి యూనివర్సిటీలో వచ్చి డబ్బున్న వారికే చదవనటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో స్పష్టంగా కనపడతా ఉంది కేంద్ర ప్రభుత్వం విదేశీ యూనివర్సిటీలు రావడం ద్వారా ఏ విధంగా పేద విద్యార్థులకు విద్యా అందుతుందో చెప్పాలన్నారు. దేశ విదేశాలకు సంబంధించిన బోధన సిబ్బందిని నియమించుకోవచ్చు ఫీజు నియంత్రణ లేకుండా ఎంతైనా నిర?యించుకో వచ్చిన స్వేఛ్ఛ ఇవ్వడం వల్ల ఈ దేశంలో ఉన్నటువంటి ఆదాయాన్ని వారి దేశాలకు తీసుకెళ్లచ్చుని రెడ్ కార్పొరేట్ పరిసి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి బరితెగింపు చర్యలు చేయడం అంటే దేశాల యొక్క విద్యా వ్యవస్థను మాతృభాషను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరాయి దేశాలకు అప్పజెప్పడం తప్ప మరొకటి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణమే యూజీసీ చైర్మన్ ఎం జగదీష్ కుమార్ విడుదల చేసిన ముసాయిదా మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. అలా లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.గణేష్ జయబాబు, నాగేంద్ర, నవీన్, నాని పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ సాంబశివయ్య

ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయండి

- హౌసింగ్ పీడీ సాంబశివయ్య

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ సాంబ శివయ్య అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, హౌసింగ్ ఎఇ సుబ్బారెడ్డి, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ గిరీష ఆదేశాల మేరకు కాలనీ ఇళ్ల పరిశీలన, ఇసుక రీచ్‌ల తనిఖీ చేయడం జరిగిందన్నారు. విధుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చూపితే సహించేది లేదన్నారు. ఇచ్చిన లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని, హౌసింగ్ లబ్ధిదారుల విషయంలో ఎలాంటి సమస్యలు రాకూడదన్నారు. చీకటిపల్లె ఇసుక రీచ్‌ను పరిశీలించి, లబ్ధిదారులకు ఇసుక సమస్యలు తలెత్తకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, హౌసింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

వ్యవసాయాధికారిగా జాఫర్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం మండలంలో వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న జాఫర్‌కు మండల వ్యవసాయాధికారిగా ఉద్యోగోన్నతి లభించింది. జాఫర్‌ను అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల వ్యవసాయ అధికారిగా ప్రభుత్వం నియమించింది. కోర్టు వివాదం కారణంగా 2020 సంవత్సరంలో రావాల్సిన ఉద్యోగోన్నతి పెండింగ్‌లో ఉండి, ఇటీవల సమస్య పరిష్కార మవ్వడంతో పదోన్నతి లభించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రభుత్వం నుండి మంజూరయ్యే సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, పనిముట్లును రైతులకు సకాలంలో అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే వ్యవసాయ పంటలకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ అధిక దిగుబడి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పదోన్నతి పట్ల రాష్ట్ర వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షులు వేణుమాధవ్ రావు, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్, వాల్మీకపురం సహాయ వ్యవసాయ సంచాలకులు వాణిశ్రీ హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయ అభివృద్ధికి నగదు వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణ పరిధిలోని ఊటుకూరు గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయం అభివృద్ధి కొరకు ఆ గ్రామవాసి డాక్టర్ చేజర్ల శేష శ్రీనివాసరాజు శనివారం రూ.25 వేల నగదు వితరణ చేశారు. ఈ నగదును ఆయన ఊటుకూరు కమ్యూనిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శేష శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఉన్నతమైన ఆశయాలతో గ్రామ యువకులు నిర్మించిన గ్రంథాలయానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ గ్రామ యువత, కమ్యూనిటీ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఊటుకూరు గ్రామం కమ్యూనిటీ సభ్యులు హరి, మోహన్, రవి, వేణు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న శేష శ్రీనివాసరాజు



తహశీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలి

పీలేరు: అంబేద్కర్ భవనం కోసం స్థలాన్ని కేటా యించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ జి.రవిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ మండలంలో భూ భకాసురుల భూదాహానికి అంతులేదన్నారు. తాము కొన్నేళ్లుగా అంబేద్కర్ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని జిల్లా, మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించుకుంటున్నా స్పందించకపోవడం బాధాక రమన్నారు. పీలేరు మండలంలో ప్రభుత్వ భూముల దురాక్రమణలో భాగంగా గూడరేవుపల్లి గ్రామం, రెవెన్యూ దాఖలా సర్వే నెం 200/3లో 0.53 సెంట్ల భూమిని రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకుందని, ఆ స్థలాన్ని అంబేద్కర్ భవనం కొరకు కేటాయించాలని కోరామన్నారు. స్పందించిన తహశీల్దారు జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్‌కుమార్, మాలమహానాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి అనంద్, మండల కోశాధికారి బాలగంగాధర్, సాయి పాల్గొన్నారు.

ప్రేమాలయంలో వృద్ధులకు అన్నదానం

రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో డి.వి రమణ (ఎస్‌బిఐ మేనేజర్)22 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు డి.వంశీ కృష్ణ ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు తమ లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ డబ్బులు వృథా చేయకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం దాత వంశీ కృష్ణ మాట్లాడుతూ తమ తండ్రి వర్ధంతి పురస్కరించుకొని జ్ఞాపకార్థంగా ఆశ్రమంలో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య, లయన్ వెంకట చలపతి, నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, దాత కుటుంబ సభ్యులు డి.రాజేశ్వరి, నాగజ్యోతి, సరోజమ్మ, శివమ్మ, కుమారి, జాన్, భారతి, వెంకట కృష్ణ సాకేత్, దేవ కృతిక పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి.. ప్రాణాలు కాపాడుకో!

రామాపురం : ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్ తెలిపారు. కడప - రాయచోటి ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. హెల్మెట్ ధరించి వాహనం నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరిగినా సురక్షితంగా బయటపడుతామని చెప్పారు. ఆటోలు, మిగతా వాహనాల వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఎక్కువ స్పీడ్‌తో వాహనాలు నడపకూడదని సూచించారు.

అందుబాటులో సంచార వైద్యశాల

రామాపురం : గ్రామీణులందరికీ అందుబాటులో వైద్యం అందాలనే ఉద్దేశంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి సంచార వైద్య సేవలు ఏర్పాటు చేశారని వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. స్థానిక పిహెచ్‌సిలో శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ నెలలో రెండు సార్లు సచివాలయాల వద్ద 104 వాహనంలో అవసమరైన వారికి వైద్యసేవలందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్యమును సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న గాజుల ఖాదర్‌బాషా

'జగన్ పిచ్చి చేష్టలకు మంత్రులే ఆలోచనలో పడ్డారు'

ప్రజాశక్తి రాయచోటి

జగన్ పిచ్చి చేష్టలకు వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులే ఆలోచనలో పడ్డారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను చీకటి జీవోలతో జగన్ అడ్డుకోవడంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారని చెప్పారు. పోలీసులు లాఠీలతో రక్త గాయాలయ్యే విధంగా గాయపరిచిన ప్రజలు తండోపతండాలుగా వచ్చి చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారన్నారు. మండల పరిధిలో గ్రామ గ్రామాలలో స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు అన్నారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా స్వేచ్ఛగా మూడు 648, కిలోమీటర్లు 341 రోజులు పాదయాత్ర చేస్తే టిడిపి ప్రభుత్వం పూర్తిస్థాయి భద్రతను కల్పించింది అది చంద్రబాబు గొప్పతనమని చెప్పారు. జగన్‌రెడ్డి, తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా రోడ్లపై ర్యాలీలు రోడ్‌షోలు, బహిరంగ సభలు పాదయాత్రలు చేసే ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. వై.ఎస్.జగన్ అరెస్టులు, అక్రమ కేసులు పాదయాత్రలు ర్యాలీలపై నిషేధాలు విధిస్తూ నియంతల ప్రవర్తిన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారే అంతిమ తీర్పునిస్తారని చెప్పారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి ,రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సంబేపల్లి మండల అధ్యక్షులు రెడ్డయ్య యాదవ్, బంగారం అంగడి అధినేత ఆమీర్జాన్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-రామాపురం

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జయరాణి రైతులకు తెలియజేశారు మండలంలోని చిట్లూరులో శనివారం రైతులు సాగు చేసిన వేరుశనగ పంట పొలంలో పొలంబడి కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగమణి అద్వర్యంలో ఏర్పాటు చేశారు. వ్యవసాయ సంచాలకులు రైతుల పొలం బడి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేరుశనగ విత్తనం విత్తే ముందు నుంచి తయారయ్యే వరకు రైతు అవలంభించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పంట దిగుబడి అధికంగా రావాలంటే కంచె, ఎర పంటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతు శిక్షణ కేంద్రం సిబ్బంది సుచిత్ర, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల ప్రకృతి వ్యవసాయ యాంకర్ సూరం వెంకటరామిరెడ్డి శ్రీదేవి పాల్గొన్నారు



రైతులకు సూచనలు ఇస్తున్న ఎడిఎ



పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

గెస్ట్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శనివారం రాయచోటి సాయి ఇన్‌స్టిట్యూట్ ఎదురుగా నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను శనివారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. గెస్ట్ హౌస్ వచ్చేందుకు చురుగ్గా జరుగుతున్న రోడ్డు పనులు పరిశీలించి రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు .కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, ఆర్ అండ్‌బి డిఇ సురేష్ నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యాత్రలను అడ్డుకోవడానికే చీకటి జిఒ : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ బాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ యాత్రలను అడ్డుకోవడానికే వైసిపి ప్రభుత్వం జీవో నంబర్ ఒకటిని తీసుకొచ్చిందని టిడిపి రాజంపేటపార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన పోలీసు 30 యాక్టు, జీవో నంబర్ ఒకటి భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్ష నాయకుల ఉద్యమాలను అనగదొక్కడానికి రోడ్ షోలు, ర్యాలీలు నిషేధిస్తూ జీవో తీసుకురావడం దుర్మార్గపు చర్యగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజలు చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అటవీ శాఖ అధికారులకు నెమలి అప్పగింత

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

శనివారం మండల పరిధిలోని ఊటుకూరులో రవి శేఖర్‌రాజు అనే రైతుకు తన పొలంలో నెమలి కదలని స్థితిలో కనిపించగా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. అటవీ శాఖ సిబ్బంది పంట పొలాల వద్దకు చేరుకుని వయసు పైబడి కదలలేని స్థితిలో ఉన్న నెమలిని ఊటుకూరు యువకులు హరికృష్ణ, అశోక్ సహాయంతో అటవీ శాఖ రేంజర్ నారాయణకు అప్పగించారు. వారు నెమలికి పంచనామా నిర్వహించి చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ నారాయణ మాట్లాడుతూ చికిత్స అనంతరం నెమలిని అటవీ ప్రాంతంలో వదలాల లేక జంతు శాలకు తరలించాలా అన్నది ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు అమలు చేస్తామన్నారు.



నెమలిని అటవీ శాఖ అధికారికి అప్పగిస్తున్న రైతు హరికృష్ణ



హెచ్చరిక బోర్డు లేని ప్రమాదస్థలం

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట నుంచి శంకరాపురం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు డబుల్‌రోడ్డు నిర్మాణంలో ఉంది. రోడ్డు పనుల కోసం పట్టణానికి సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద కల్వర్టు నిర్మిస్తున్నారు. అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకపోవడంతో వాహన దారులు రాత్రి వేళల్లో రోడ్డులో తీసిన గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. శుక్రవారం రాత్రి ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమాదానికి గురయ్యారు.గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఉన్నతాధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కలకడ

మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలోని మాదిగపల్లి గ్రామంలో అంజన్నయ్య గుండెపోటుతో మరణించగా, అతని భార్య ఈశ్వరమ్మకు ప్రభుత్వం నుండి వైఎస్ఆర్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరు అయ్యింది. ఎంపిపి శ్రీదేవి రవికుమార్ చేతుల మీదుగా మృతుని కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా కింద వచ్చిన లక్ష రూపాయలను వారికి అందజేశామని చెప్పారు.సహజ మరణానికి బీమా కింద ఒక లక్ష రూపాయలు, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఐదులక్షలు, ప్రమాదంలో శాశ్వతంగా అంగవైకల్యం కలిగిన వారికి రెండులక్షలు, ప్రమాదంలో తాత్కాలికంగా ప్రమాదానికి గురైన వారికి 50 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.నారాయణ, పంచాయతీ కార్యదర్శి నందిని, డిజిటల్ అసిస్టెంట్ రామాంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెనూ తప్పక పాటించాలి

ప్రజాశక్తి- కలకడ

అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ, మాదిగ పల్లెలో ఉన్న అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాలను ఎంపిపి తనిఖీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు నిర్వహించారు. మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని, నాణ్యమైన భోజనాలు పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల కోసం ప్రత్యేకమైన పోషకాహారాలు అందిస్తున్నారని, వాటిని గర్భవతులకు ,బాలింతలకు, పౌష్టికాలకు అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల హాజరు ,రికార్డులు, పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.నారాయణ, పంచాయతీ కార్యదర్శి నందిని , అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఐసిడిఎస్ మదనపల్లి పరిధిలోని నిమ్మనపల్లి మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు, మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ను ప్రభుత్వం విడుదల చేసినట్లు సిడిపిఒ సుజాత తెలిపారు. స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్ భానులక్ష్మిదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త పోస్టులకు దేవళంకురవపల్లి- (బిసి-బి), దిగువమాచిరెడ్డిగారి పల్లి (ఎస్‌సి) కేటగిరికి చెందినవారు దరఖాస్తు చేసు కోవాలన్నారు. సహాయకురాలు పోస్టులకు కొమ్మిరెడ్డిగారిపల్లి(ఒసి), గంగా పురంపల్లి (ఎస్‌సి) కేటగిరికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దర ఖాస్తు చేయు అభ్యర్థులు 01-07-2023 వతేదీ నాటికి 21 ఏళ్ళు నిండి 35 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికంగా ఉంటూ వివాహితులై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారికి దరఖాస్తులను మదనపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో తీసుకోవాలన్నారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. **పెద్దమండ్యం :** తంబళ్లపల్లి ప్రాజెక్ట్ పరిధిలో పెద్దమండ్యం మండలంలో 2 అంగన్వాడీ పోస్టులు, 4 సహాయకురాలు పోస్టులు మంజూరయ్యాయి. మండలంలోని బండ్రేవుపల్లె కేంద్రాలల్లో అంగన్వాడీ టీచర్, తుస్సువారిపల్లి, గుడిసెవారిపల్లి, కుమ్మరపల్లి, బత్తినగారి పలిలో అంగన్వాడీ సహాయకులు పోస్టులు ఉన్నాయి. అర్హులు జనవరి 13 సాయంత్రం 5 గంటలలోపు ప్రాజెక్ట్ తంబళ్లపల్లి కార్యాలయంలో దరఖాస్తు చేర్చాలని ఆదేశించారు.**రామసముద్రం:** మండలపరిధిలో గ్రామాలవారిగా గుండ్లపల్లి 2 ఒసి , నారిగానిపల్లి ఒసి , అంగన్వాడీ సహాయకులు 3 సంత మైదానం ఒసి, అరికెల ఒసి, ఆర్.కమ తంపల్లి బిసి-ఎ , కేటగి రీలకు చెందిన అభ్యర్థులు 13వ తేదీ లోపు దరఖాస్తులు చేసు కోవ చ్చునని తెలిపారు. పుంగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తు రుసుముతో సమర్పించాలని తెలిపారు.

పాఠశాలకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక లక్ష రూపాయలు విరాళాన్ని 1994-95 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాబ్యాచ్ లో చదివిన వారు అనేక రంగాలల్లో ఉన్నత స్థానాలల్లో వున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదివిన మేము అందరం కలసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలు ఇస్తూన్నామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయలు రామకృష్ణ, ప్రసాద్ , పాల్గొన్నారు.

స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి : పీడీ

ప్రజాశక్తి-కలికిరి

డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పీడీ రూతు సూచించారు. శనివారం స్థానిక సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల స్థాపన కొరకు డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైట ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి ఆహారశుద్ధి క్రమబద్ధీకరణ పథకం భారత ప్రభుత్వ ఆహారశుద్ధి పరిశ్రమల శాఖా భారత ప్రభుత్వంవారి సౌజన్యంతో ఒకరోజు వ్యవస్థాపక అభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పొదుపుసంఘాల డ్వాక్రా సభ్యులకు ఆహార శుద్ధి ఉత్పత్తులను, ఆహార పరిశ్రమల స్థాపనకు అవసరమగు ప్రభుత్వ అనుమతులు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, ప్రోత్సాహకాలు గురించి వారికి తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంస్థ నుండి పి.హేమాద్రి మాస్టర్, ట్రైనర్ వారి ఆహార శుద్ధి పరిశ్రమలపై పూర్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ దేవసేన, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలపై అవగాహన కల్పిస్తున్న పీడీ రూతు

8 దశాబ్దాల తర్వాత ఊరికి రోడ్డు

దళితవాడ దారి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కురబలకోట

ఎనభైఏళ్ల తర్వాత వారి గ్రామానికి రోడ్డు వేయడంతో గ్రామస్తులు ఆనందానికి అవధుల్లేవు. మండలంలోని బుడతనరాళ్ల హరి జనవాడకు శనివారం రోడ్డు సౌకర్యం కల్పించారు. గ్రామం ఏర్పాటైనప్పటి నుండి ఈ ఊరికి రోడ్డు లేదు. కాలిబాటలో రైతుల దయాదాక్షిణ్యాలతో ఇన్నేళ్లుగా రాకపోకలు సాగిస్తూ వచ్చారు. గతంలో ఎన్నో ప్రయత్నాలు సాగినా ఫలించలేదు. 80 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఈ ఊరికి రోడ్డు సౌకర్యం ఏర్పడింది. సామరస్య పరిష్కారంతో సమస్య సాధ్యమైంది. ఇన్నేళ్లుగా ఓ రైతు అభ్యంతరం చెబుతూ వచ్చారు. పలు సమావేశాల్లో రోడ్డు సమస్య గురించి చర్చకు వచ్చేది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కూడా రోడ్డు వేయిస్తానని హామీ నిచ్చారు. రోడ్డు చేయాలని ఆయన కూడా ఆదేశించారు. ఎంపిపి బి.దస్తగిరి, తహశీల్దార్ ఎంబి.మే శ్వరరావు శనివారం గ్రామస్తులతో చర్చించారు. అభ్యంతరం చెబుతూ వచ్చిన రైతుతో మాట్లాడారు. రికార్డు ప్రకారం విలేజ్ ప్లాన్ లో కడప రోడ్డు హైవే నుండి ఊరి వరకు రోడ్డు ఉందని దీనితో రోడ్డు వేయకతప్పడం లేదని నచ్చచెప్పారు. నమస్యను పటాపంచలు చేశారు. అదే రోజు రోడ్డుకు కొలతలు గుర్తించి జెసిబితో రోడ్డు పనులు ప్రారంభించారు. చిరకాలకల నేరవేరడంతో గ్రామస్తులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుభాషిణీ, శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ డిఆర్. ఉమాపతిరెడ్డి, సర్వేయర్ భువనేశ్వరి, విఆర్ఒ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



దళితవాడకు వేస్తున్న రోడ్డు



ప్రజలతో మాట్లాడుతున్న స్థానిక నాయకులు

నేటి నుంచి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-నందలూరు

సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8 తేది నుండి 12వ తేది వరకు ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ లను స్మరించు కుంటూ వారి పేరుతో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పోతురాజు మస్తానయ్య పేర్కొన్నారు. ఇందులో భాగంగా 8న కబడ్డీ పోటీలు, 9న ముగ్గుల పోటీలు, 10న దంపతులు ఉట్టి కొట్టే కార్యక్రమం, 27న భరతనాట్యం, వెస్ట్రన్ డాన్స్ ప్రోగ్రామ్స్, జూనియర్స్ మరియు సీనియర్స్ లకు, 28న వెస్ట్రన్ సినిమా డ్యూయెట్ సీనియర్లకు, 29 న వెస్ట్రన్ గ్రూప్‌డాన్స్ జూనియర్స్, సీనియర్స్ లకు ఉంటాయన్నారు. కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-గాలివీడు

ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఎస్ఐ వెంకట శివకుమార్ పేర్కొన్నారు. శనివారం గుర్రాలమెట్టలో వాహనాల తనిఖీల్లో భాగంగా స్పెషల్‌డ్రైవ్ కింద హెల్మెట్‌పై వాహన దారులకు అవగాహన కల్పించారు. వాహనం నడుపుతున్న వ్యక్తి, వెనుక కూర్చున్న వ్యక్తి తప్పక హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జార్జి, పిసిఇరుగంరెడ్డి పాల్గొన్నారు

ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు బి.రెడ్డన్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సహకారంతో జిల్లా నుండి విచ్చేసిన హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, లెప్రసీ, ఎనీమియా, వివిధ కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగరాజు వి.నరేంద్ర, వెంకటేశ్వరనాయక్, వైద్యసిబ్బందిజ్యోతి, లక్ష్మి దేవి, పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు గుర్రంకొండ విద్యార్థులు

ప్రజాశక్తి-గుర్రంకొండ

ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు గుర్రంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.సంధ్యారాణి , రేవంత్‌కుమార్‌రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల పీడీ సి.రమేష్‌బాబు తెలిపారు. పెద్దపంజాణి మండలం నిడిగుంటలో జరిగిన ఉమ్మడిచిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. పాల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో అండర్-17లో ఈ విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని ఎంపిడిఒ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివయ్య, పుర ప్రముఖులు యోగేంద్ర, నక్క గోపి, మొదలగువారు అభినందించారు.

డేటాబేస్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కురబలకోట

లైనెక్స్ హార్డ్‌వేర్‌కు సరైన హార్డ్‌వేర్ డ్రైవర్లు లేకుంటే ల్యాప్ టాప్ లో కొన్ని విధులు పనిచేయవని కళాశాల పూర్వవిద్యార్థి ఇందుప్రియ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం అంగళ్లు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్‌టి విద్యార్థులకు లైనెక్స్ అండ్ డేటాబేస్ పై గెస్ట్‌లెక్చర్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్సుపర్సన్‌గా కళాశాల పూర్వ విద్యార్థి, ఇన్ఫోబెల్ ఐటీ సోలుషన్స్, సిస్టం ఇంజనీర్ ఆలూరు ఇందుప్రియ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టం పై ఐటీ కంపెనీ లలో జరిగే డెవలప్మెంట్ మరియు ఉద్యోగ అవకాశాల గురుంచి విద్యార్థులకు వివరించారు. ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో లైనెక్స్ అగ్రగామిగా పరిగణించబడుతుదని, ఇది చాలా వరకు ల్యాప్‌టాప్ సాఫ్ట్‌వేర్ హార్డ్‌వేర్ స్పెసిఫికేషన్‌లకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమం లో అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి

గర్నిమిట్టలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పీలేరు

టిటిడి, స్విమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో గర్నిమిట్టలో పింక్ బస్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం కెవి పల్లెమండలం, గర్నిమిట్టలో 40 ఏళ్ళు వయస్సు పైబడిన మహిళల్లో సంక్రమించే రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. సుమారు రూ.7 నుండి రూ.10 వేల వరకు ఖర్చుయ్యే వైద్య పరీక్షలను పింక్ బస్‌లోమహిళా వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి, ఏపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, జెడ్పిటిసి గజ్జలశృతి, శీనురెడ్డి, మండల కన్వీనర్ వెంకటరమణా రెడ్డి, పీలేరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడప గిరిధర్ రెడ్డి, గర్నిమిట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ రమనమ్మ పాల్గొన్నారు.

నేడు జిల్లా హాకీ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-కడప

ఈనెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు కడప జిల్లా స్పోర్ట్స్ అథారిటీస్టేడియంలో జిల్లాస్థాయిజూనియర్, సబ్‌జూనియర్ బాల బాలికలకు, జూనియర్, సీనియర్, మహిళ జిల్లాస్థాయి హాకీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎం.శేఖర్ తెలిపారు. బాలుర జూనియర్ జట్టుకు జనవరి 1, 2013 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. ఎంపికైన జూనియర్ బాలుర జిల్లా జట్టు ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు నంద్యాలలో నిర్వహించే జూనియర్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. బాలికల సబ్ జూనియర్ జట్టుకు జనవరి 1, 2006 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. జూనియర్ బాలికల జట్టుకు జనవరి1, 2003 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. మహిళా జట్టుకు 01.01.1994 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. ఎంపికైన సీనియర్ మహిళా జట్టు ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు ఏలూరులో ఏలూరులో నిర్వహించే సీనియర్ మహిళల హాకీ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే జిల్లా జట్టు ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల జాబితా లిస్టు, జన్మదిన ధ్రువీకరణ పత్రం తీసుకువచ్చి హాకీ కోచ్ రమేష్ బాబుకు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.



ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో కస్తూరివిశ్వనాథనాయుడు

భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని స్థానిక మైలపల్లి వడ్డేపల్లి గ్రామంలో శనివారం టిడిపి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కెకె.చౌదరి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ కస్తూరివిశ్వనాధనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం భవన కార్మికులుగా జీవనం కొనసాగించే వడ్డేపల్లి గ్రామస్తులకు వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇసుక కొరత వలన సరిగా పనులు లేక ఇబ్బందులు పడలేక ఇతర దేశాలకు ఎక్కువసంఖ్యలో వలసలు వెళ్లారని వారన్నారు. వ్యవసాయం చేయాలన్న గిట్టుబాటు ధరలు లేక పంటలకు వాడి ఎరువులు రైతులకు అందని ద్రాక్ష పండులాగా మారాయన రైతు నష్టాల ఊబిలో చిక్కుకుపోతున్న రైతు భరోసా అంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రభుత్వం మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయిని ఆదిలక్ష్మి, మైలపల్లి మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి శ్రీనివాసులు, బిసి సెల్ ఉపాధ్యక్షులు కమతం నాగరాజు, బాలకృష్ణ యాదవ్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుండాలయ్య యాదవ్, వాణిజ్య భాగం కార్యనిర్వహణ కార్యదర్శి బొంగటావల రాజశేఖర్ ,యానాది పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మూడవ అదనపు జిల్లా జడ్జి మురళీకృష్ణ

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 11వ తేదీన జరిగే లోక్ అదాలతో కక్షిదారులు సద్వినియోగ ˆపరచుకోవాల్సినదిగా జిల్లా మూడవ అదనపు జడ్జి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ తెలిపారు. శనివారం తాళ్లపాక గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో సీనియర్‌సిటిజన్‌కు సంబంధించిన భరణం కేసును పరిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నేషనల్‌లోక్ దాలత్ కొరకు ఫ్రీ సిట్టింగ్ అందుబాటులో ఉంటుందని శనివారం నుంచి ఫ్రీ సిట్టింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి ఎన్.సరస్వతి సబ్ జైలును తనిఖీ చేసి అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సంబంధమైన సమస్యలు, వాటిపరిష్కారం గురించి తెలిపారు. సివిల్ సంబంధిత అంశాలపై ప్రజలకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసులు, నాగేశ్వరరావు, తాళ్లపాక ఎంపిటిసి, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం ఎంపిడిఒగా పి.శ్రీనివాసరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదే కార్యాలయంలో కొంత కాలంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తుండేవారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఒ ఉద్యో గోన్నతిపై వెళ్లారు. ఆ స్థానంలో శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కార్యాలయంలో ఇఒపిఆర్‌డి పి.శశిధర్‌రెడ్డి, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

ప్రాసెసింగ్ యూనిట్ రైతులకు ఉపయోగకరం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక బ్రాహ్మణపల్లిలో నిర్మాణంలో ఉన్న అరటి ప్రాసెసింగ్ యూనిట్ పనులు దాదాపు పూర్తికానున్నాయని ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ హార్టికల్చర్ ఆఫీసర్ జి.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అజయ్‌కుమార్ మాట్లాడుతూ పూర్తయిన తర్వాత రైతు సంఘానికి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తామన్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ మొత్తం ఖర్చు రూ.4కోట్లు అవుతుందన్నారు. ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ అనిల్‌కుమార్, సునీల్‌బాబు స్టేట్ కో -ఆర్డినేటర్, రైతు సంఘ ప్రతినిధులు బలరామిరెడ్డి, రైతులు ఉన్నారు.

విజయాలతో దూసుకెళుతున్న ఎపిఎస్‌పిడిసిఎల్ జట్టు

ప్రజాశక్తి-కడప

కాకినాడలో జరుగుతున్న విద్యుత్ శాఖ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్లో కడప ఎపిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ జట్టు వరుస విజయాలతో ముందుకు దూసుకు వెళుతుంది. మొదటి మ్యాచ్లో రాజమండ్రి ట్రాన్స్‌కో జట్టుపై 85 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఆడిన రెండో మ్యాచ్లో విద్యుత్ సౌదా రిక్రియేషన్ క్లబ్ జట్టు పై ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి ముందుకు దూసుకు వెళుతుంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన విద్యుత్ సౌదా రిక్రియేషన్ క్లబ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. కడప జట్టులోని భరణి రెండు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 139 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కడప సర్కిల్ జట్టు నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసి ఆరువికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది జట్టులోని నరేంద్ర రెడ్డి 46 బంతులలో 74 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. మహమ్మద్ అలీ 22 బంతులలో 27 పరుగులు చేసాడు.



ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి- కలకడ

జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ స్థానిక జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో మాట్లాడుతూ వీలైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఈ ఏడాది ఉగాదికి నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి ఇంటి లబ్ధిదారుడు త్వరితగతిన పూర్తి చేసి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్ నారాయణ, హౌసింగ్ ఎఇ రమణయ్య ,పంచాయతి కార్యదర్శి నందిని, వర్క్ ఇన్స్పెక్టర్ నాగమణి నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చరిష్మాంజలి, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఇకెవైసి నమోదు చేయిస్తున్న వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో పిఎం కిసాన్ నగదును పొందుతున్న లబ్ధిదారులందరూ ఇకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఆర్‌బికె వ్యవసాయ, ఉద్యానవన సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ పొందుతున్న ప్రతి ఒక్క రైతు కూడా ఇ-కెవైసిని సమీపంలోని రైతు భరోసా కేంద్రం లో, మీసేవలో, కామన్‌సర్వీస్‌సెంటర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మండలంలో పిఎంకిసాన్ నగదు పొందుతున్న రైతులు 5488 మంది ఉండగా, 3573 మంది రైతులు ఇ-కెవైసి చేసుకున్నారని అన్నారు. మిగిలిన 1915 మంది రైతులు ఇప్పటికీ చేసుకోలేదని, చేసుకోని రైతులకు పిఎం కిసాన్ 13వ విడత నగదు అందదని తెలిపారు. మరింత సమాచారానికి రైతు భరోసా కేంద్రం లోని వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు శ్రీకాంత్, కుమార్ నాయక్, జయకృష్ణవేణి, రెడ్డి బాబు, వెంకటేష్, రాజశేఖర్, మంజుల, మణికంఠ, రెడ్డికుమారి పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా ఆర్‌కె.రఘు

ప్రజాశక్తి -బి.కొత్తకోట

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నూతన కన్వీనర్‌గా ఆర్.కె.రఘు మాదిగ నియమితులయ్యారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుడ్డు రామకృష్ణ మాదిగ సూచనలతో ఎంఎస్‌సి నియోజకవర్గ ఇంచార్జ్ దుమ్ము చిన్నా ఆధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆర్.కె.రఘు మాదిగకు నియామక పత్రం అందజేశారు. ఆర్.కె.రఘుమాదిగ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎంఆర్‌పిఎస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలు పుతున్నానన్నారు. మాదిగ జాతి అభివృద్ధికి, వర్గీకరణకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిజాయితీగా, చిత్తశుద్ధితో పనిచేస్తామని స్పష్టం చేశారు.

క్రైం కార్నర్



నిందితుడి అరెస్టును చూపిస్తున్న డిఎస్‌పి

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

రూ.2 లక్షలు నగదు స్వాధీనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దృష్టి మరల్చి బ్యాంకుల వద్ద నగదును దొంగలించే అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. శనివారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ 27వ తేదిన సాయంత్రము4.10గంటల సమయములో మదన పల్లెటౌన్, కెనరా బ్యాంకు నందు కురబ లకోటకు చెందిన మురళి తనగోల్డ్‌ను తాకట్టుపెట్టి, తీసుకొన్న డబ్బులు రూ.2.50,000లను ఒక ప్లాస్టిక్ కవర్లో పెట్టి, దానిని అతని మోటార్ సైకిల్ సైడు బ్యాగులో పెట్టుకొని తన సోదరుడు మల్లికార్జున కలిసి మోటార్ సైకిల్‌ల్లో తన ఊరికి పోతూ మార్గ మధ్యలో టమోటా మార్కెట్ యార్డుకు దగ్గరలో గల హోటల్ వద్ద వారి మోటార్ సైకిల్‌ను ఆపారని తెలిపారు. వారిని అనుసరిస్తూ వెళ్ళిన సునీల్, ఎ.బాలు, అతని అను చురులు రవి, హరీష్ కలిసి వారి మోటార్ సైకిల్‌కు పంచరు చేశారు. వాహ నాన్ని తీసుకొని పంచరు వేసుకుంటూ ఉండగా, వారిని గమనించిన సునీల్, రవి, హరీస్‌లు కలిసి వారిలో ఒక వ్యక్తి మురళిని మాటల్లో పెట్టగా, మరొక వ్యక్తి మోటార్ సైకిల్ ను స్టార్ట్ చేసుకోగా, మూడవ వ్యక్తి సదరు మురళి మోటార్ సైకిల్ సైడు బ్యాగులో గల డబ్బులను దొంగలించుకొని పారిపోయాడని తెలి పారు. విషయముపై మురళి మదనపల్లె టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వారిలో సునీల్‌ను పట్టుకొని దొంగలించిన డబ్బులను రికవరీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో టూటౌన్‌సిఐ మురళీకృష్ణ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ప్రజాశక్తి-మదనపల్లి

హత్యాయత్నం చేసిన పాల్పడ్డ యువకుడిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప సీఐ మురళీకృష్ణలు తెలిపారు. శనివారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి సిటిఎం రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉంటున్న వారధిపై ఆర్థిక లావాదేవీలు కారణంగా కలికిరి బిసి కాలనీకి చెందిన భానుప్రకాష్, శుక్రవారం దాడిచేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ములకలచెరువు : కర్ణాటక రాష్ట్రం నుండి ద్విచక్ర వాహనంలో మద్యం తరలిస్తున్న ఇద్దరినీ అరెస్టుచేసి ద్విచక్రవాహనంతో బాటు మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మద్దయ్యగారి పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, పులికల్లుకు చెందిన చంద్రశేఖర్ కర్ణాటక మద్యం తరలిస్తుండగా కందుకూరు పంచాయతీ జింకల బోర్డు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.